నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
04.

**అమృత్ రాజ్, పేస్**

భారత టెన్నిస్ దిగ్గజాలు లియాండర్ పేస్, విజయ్ అమృత్ రాజ్ 'ఇంటర్నేషనల్ హాల్ ఆఫ్ ఫేమ్'లో చోటు దక్కినట్లు నిర్వాహకులు జూలై 21న వెల్లడించారు. దీంతో ఈ ఘనత సాధించిన తొలి ఆసియా టెన్నిస్ ప్లేయర్లుగా నిలిచారు. 1996లో అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన పేస్ తన సుదీర్ఘ కెరీర్‌లో 8 పురుషుల డబుల్స్, 10 మిక్స్‌డ్ డబుల్స్ టైటిళ్లను గెలుచుకున్నాడు. 'ప్లేయర్ కేటగిరీ'లో పేస్‌కు ఈ గౌరవం దక్కింది. అమృత్‌రాజ్‌కు 'కాంట్రిబ్యూటర్ కేటగిరీ'లో గుర్తింపు దక్కింది. వింబుల్డన్, యూఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్ చేరిన తొలి భారత టెన్నిస్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు.

# సిల్చార్ సమీపంలో ఎన్‌హెచ్-37 వద్ద ముగిసే రహదారి ఏది?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**జాగ్రఫీ**

**1. భారతదేశాన్ని మిగిలిన ఆసియా నుంచి వేరు చేసే పర్వత శ్రేణుల్లో లేనిది ఏది?**
1) హిందూకుష్ పర్వతాలు 2) కారకోరం పర్వతాలు
3) హిమాలయాలు 4) అరకాన్‌యోమా

**2. నిశ్చిత వాక్యం (ఏ): భారత తూర్పు తీరాల నుంచి ఓడరేవులు, నౌకాశ్రయాలను అభివృద్ధి చేయడం చాలా కష్టం**
**కారణం (ఆర్): తూర్పు తీరాలు చాలా పొడవైన ఖండాంతర షెల్ఫ్‌ను 500 కి.మీ. కలిగి ఉంటాయి**
**పై వాటిలో ఏది నిజం?**
1) ఏ, ఆర్ సరైనవి. ఆర్ ఏ కు సరైన వివరణ
2) ఏ, ఆర్ సరైనవి. ఆర్ ఏ కు సరైన వివరణ కాదు
3) ఏ సరైనది, ఆర్ సరైనది కాదు
4) ఏ, ఆర్ సరైనవి కావు

**3. నైరుతి రుతుపవనాలను స్వీకరించే దేశంలోని చివరి భాగం?**
1) అహ్మదాబాద్ 2) నాగపూర్
3) భువనేశ్వర్ 4) హైదరాబాద్

**4. దేశంలోని కింది నగరాలను భూమధ్యరేఖ నుంచి పెరుగుతున్న అక్షాంశ క్రమంలో అమర్చండి?**
ఎ. గ్వాలియర్ బి. నాగపూర్ సి. భోపాల్
డి. హైదరాబాద్ ఇ. పూనా
1) డి, ఇ, బి, సి, ఎ 2) ఇ, డి, సి, బి, ఎ
3) డి, ఇ, ఎ, సి, బి 4) ఇ, డి, బి, ఎ, సి

**5. దక్షిణం నుంచి ఉత్తరానికి అండమాన్, నికోబార్ ద్వీప సముదాయాన్ని సరిగా ఏర్పాటు చేయండి?**
ఎ. గ్రేట్ నికోబార్ బి. లిటిల్ అండమాన్
సి. కార్ నికోబార్ డి. సౌత్ అండమాన్
1) డి, సి, బి, ఎ 2) సి, బి, ఎ, డి
3) ఎ, సి, బి, డి 4) డి, బి, ఎ, సి

**6. కింది వాటిని జతపర్చండి?**
ఎ. హిమాద్రి 1. అత్యున్నత హిమాలయాలు
బి. హిమాచల్ 2. నిమ్న హిమాలయాలు
సి. శివాలిక్ 3. బాహ్య హిమాలయాలు
డి. సహ్యాద్రి 4. పశ్చిమ కనుమలు
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**7. కింది నదులు, వాటి జన్మస్థలాలతో జతపర్చండి?**
ఎ. జీలం 1. రాకాస్ సరస్సు
బి. చీనాబ్ 2. వెరినాగ్
సి. సట్లెజ్ 3. రోహతంగ్ కనుమ
డి. బియాస్, రావి 4. బారాలాప్చాలా కనుమ
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**8. చోటానాగపూర్ పీఠభూమిని 'రూర్ ఆఫ్ ఇండియా'గా పిలవడానికి కారణం ఏమిటి?**
1) జర్మనీలోని రూర్ లాగే చోటానాగపూర్ పీఠభూమి కావడం
2) జర్మనీలోని రూర్ లాగే చోటానాగపూర్ జల విద్యుత్పాదనకు నెలవు కావడం
3) జర్మనీలోని రూర్ లాగే చోటానాగపూర్ కూడా ఖనిజాలకు కాణాచి కావడం 4) పైవన్నీ

**9. ప్రతిపాదన (ఏ): చెరకు పంటకు ఉష్ణమండల ప్రాంతాలు అనుకూలమైనవి**
**కారణం (ఆర్): ఉష్ణమండల ప్రాంతాల్లో పాగమంచు చాలా తక్కువగా ఏర్పడుతుంది**



1) ఏ, ఆర్ సరైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ
2) ఏ, ఆర్ సరైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఏ సరైనది, ఆర్ సరైనది కాదు
4) ఏ సరైనది కాదు, ఆర్ సరైనది

**10. కింది ఏ జలపాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది?**
1) కెల్పి 2) తలకోన 3) జోగ్
4) శివసముద్రం జలపాతం

**11. పశ్చిమం నుంచి తూర్పు వైపు ఉన్న నగరాలు వరుసగా ....**
1) రాజ్‌కోట్, బరోడా, ఖరగ్‌పూర్, బిలాస్‌పూర్
2) బికనీర్, అలీఘర్, దర్భంగా, నౌగంగా
3) ఇండోర్, రూర్కెలా, అగర్తలా, జంషెడ్‌పూర్
4) నాసిక్, ఔరంగాబాద్, బెర్హంపూర్, నాందేడ్

**12. జాతీయ పార్కులు, అవి ఉన్న రాష్ట్రాలను జతపర్చండి?**
ఎ. కంజెర్ ఘాటి 1. ఛత్తీస్‌గఢ్
బి. నాగర్‌హోల్ 2. హర్యానా
సి. కుగ్గి వన్యప్రాణి శాంక్చువరీ 3. హిమాచల్‌ప్రదేశ్
డి. సుల్తాన్‌పూర్ బర్డ్ శాంక్చువరీ 4. కర్ణాటక
1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**13. కింది ఏ రక్షిత ప్రాంతాలను టైగర్ రిజర్వులుగా ప్రకటించారు?**
ఎ. బందీపూర్ బి. భితర్‌కనిక
సి. మానస్ డి. సుందర్బన్స్
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**14. కొండలు, అవి ఉండే ప్రాంతాలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి?**
ఎ. యాలకుల కొండలు- కోరమండల్ తీరం
బి. కైమూర్ కొండలు- కొంకణ్ తీరం
సి. మహదేవ్ కొండలు- మధ్య భారతదేశం
డి. మికిర్ కొండలు- ఈశాన్య భారతదేశం
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) బి, డి

**15. మనం హిమాలయాల్లో ప్రయాణిస్తున్నప్పుడు కింది వాటిని చూస్తాం**
ఎ. లోతైన గార్జ్‌లు
బి. 'S' ఆకారపు మలుపు నదీ మార్గాలు
సి. సమాంతర పర్వతశ్రేణులు
డి. నిటారుగా ఉండటం వల్ల కొండచరియలు విరిగిపడటం
**పై వాటిలో ఏ అంశాల ఆధారంగా హిమాలయాలు 'యంగ్ ఫోల్డ్ మౌంటెయిన్స్' అని చెబుతారు?**
1) ఎ, బి 2) ఎ, బి, డి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

**16. నిశ్చిత వాక్యం (ఏ): ఎల్లప్పుడూ భూమికి చంద్రుడికి చెందిన ఒకే పార్శ్వం కనిపిస్తుంది**
**హేతువు (ఆర్): చంద్రుడు 23 1/2 రోజుల్లో స్వీయ అక్షం మీద భ్రమిస్తూ ఉంటాడు. దాదాపు ఒకే సమయంలో భూమిని చుట్టడం జరుగుతుంది**
1) ఏ, ఆర్ సరైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ
2) ఏ, ఆర్ సరైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఏ సరైనది, ఆర్ సరైనది కాదు
4) ఏ సరైనది కాదు, ఆర్ సరైనది

**17. గుజరాత్ పోర్‌బందర్ నుంచి ప్రారంభమై అసోంలోని సిల్చార్ సమీపంలో ఎన్‌హెచ్-37 జంక్షన్ వద్ద ముగిసే రహదారి ఏది?**
1) ఎన్‌హెచ్-27 2) ఎన్‌హెచ్-22
3) ఎన్‌హెచ్-68 4) ఎన్‌హెచ్-42

**18. ఒక ప్రయాణికుడు మంగళూరు, పారాదీప్, కరైకాల్, ట్యూటికోరన్‌లకు వెళ్లాలనుకుంటే కింది వాటిలో అతడు ఏ రాష్ట్రానికి వెళ్లాల్సిన అవసరం లేదు?**
1) ఒడిశా 2) తమిళనాడు
3) గుజరాత్ 4) కర్ణాటక

**19. జనాభా ఆధారంగా సరైన ఆరోహణా క్రమాన్ని గుర్తించండి?**
1) పశ్చిమబెంగాల్ - బీహార్ - మహారాష్ట్ర -ఉత్తరప్రదేశ్
2) బీహార్ - మహారాష్ట్ర - పశ్చిమ బెంగాల్ -ఉత్తరప్రదేశ్
3) ఉత్తరప్రదేశ్ - మహారాష్ట్ర - పశ్చిమ బెంగాల్ - బీహార్
4) మహారాష్ట్ర - పశ్చిమ బెంగాల్ - బీహార్ - ఉత్తరప్రదేశ్

**20. కింది వాటిని జతపర్చండి?**
ఎ. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం 1. మిజోరం
బి. ఎస్సీ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం 2. ఉత్తరప్రదేశ్
సి. ఎస్టీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం 3. గోవా
డి. ఎస్టీ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం 4. మధ్యప్రదేశ్
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**21. తమిళనాడుకు చెందిన 'యురాలీలు' దేనికి చెందినవారు?**
1) మంగోలాయిడ్ 2) నీగ్రిటో
3) ప్రొటో ఆస్ట్రలాయిడ్ 4) నోర్డిక్

**22. ఇందిరాగాంధీ జాతీయ పార్క్ ఏ జిల్లాలో ఉంది?**
1) చిత్తూరు 2) కర్నూలు
3) విశాఖ 4) కృష్ణా

**23. ముర్రా, భద్వారి, రోహతక్ జాతులు వేటికి చెందాయి?**
1) మేకలు 2) గొర్రెలు
3) బర్రెలు 4) గుర్రాలు

**24. అలియాబెట్ చమురు క్షేత్రం ఉన్న ప్రదేశం?**
1) మహారాష్ట్ర 2) అసోం
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

**25. జతపర్చండి?**
**మారు పేరు గ్రహాలు**
ఎ. గ్రీన్ ప్లానెట్ 1. శుక్రుడు
బి. వలయ గ్రహం 2. అంగారకుడు
సి. అరుణ గ్రహం 3. వరణుడు
డి. వేడి గ్రహం 4. శని
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**26. అగ్నిశిలలకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**
1) అగ్నిశిలల్లో శిలాజలం ఉండదు
2) అగ్నిశిలల్లో సిలికా నిక్షేపాలు ఉంటాయి
3) అగ్నిశిలల్లో సహజ వాయువు నిక్షేపాలుంటాయి
4) అగ్నిశిలలు ముద్దగా ఉంటాయి

**27. కింది వాటిలో సరైనవి ఎంచుకోండి?**
ఎ. భూమధ్యరేఖా ప్రాంతంలో సంవత్సరం సాధారణంగా 4 రుతువులుగా విభజించారు
బి. మధ్యధరాలో వేసవి అధిక వర్షపాతం ఉంటుంది
సి. చైనా రకం శీతోష్ణస్థితిలో సంవత్సరం మొత్తం వర్షపాతం ఉంటుంది
డి. ఎత్తయిన ప్రాంతాల్లో వివిధ రకాల వాతావరణ మార్పులు కలుగుతాయి
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) సి, డి

**28. ఏ కారణంతో వివిధ రుతువుల్లో పగలు, రాత్రి నిడిమా (లెంత్ ఆఫ్ టైమ్) మార్పులు సంభవిస్తాయి?**
1) భూమి దాని అక్షంపై పరిభ్రమించడం వల్ల
2) భూమి దీర్ఘవృత్తాకార పరిధిలో సూర్యుని చుట్టూ పరిభ్రమించడం వల్ల
3) ఆ ప్రదేశ అక్షాంశ స్థితి కారణం
4) వాలుగా ఉండే అక్షంపై భూమి పరిభ్రమించడం వల్ల

**29. దక్షిణార్ధగోళంలో పశ్చిమ పవనాలు ఉత్తరార్ధగోళంలో కంటే పటిష్టంగా ఉంటాయి ఎందుకు?**
ఎ. ఉత్తరార్ధగోళంతో పోలిస్తే దక్షిణార్ధగోళంలో ఉపరితలం తక్కువగా ఉంటుంది
బి. ఉత్తరార్ధగోళంతో పోలిస్తే దక్షిణార్ధగోళంలో కొరియాలిస్ బలం ఎక్కువగా ఉండటం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీ కాదు

**30. వర్షం కురిసేటప్పుడు ఆకాశంలో ఉరుములు, ఏర్పడటానికి కారణం?**
ఎ. ఆకాశంలో క్యుములోనింబస్ మేఘాలు ఒకదానితో ఒకటి కలవడం వల్ల
బి. నింబస్ మేఘాలను వేరు చేసే మెరుపులు
సి. గాలి, నీటి బిందువులు అతివేగంగా పైకి పయనించడం
1) ఎ 2) బి, సి 3) ఎ, సి 4) పైవేవీ కావు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-4, | 2-1, | 3-1, | 4-1, | 5-3, |
| 6-1, | 7-2, | 8-3, | 9-1, | 10-2, |
| 11-3, | 12-4, | 13-2, | 14-3, | 15-4, |
| 16-4, | 17-1, | 18-3, | 19-1, | 20-1, |
| 21-2, | 22-3, | 23-3, | 24-3, | 25-3, |
| 26-3, | 27-4, | 28-4, | 29-1, | 30-2. |

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్
9966330068



**1. నీటి పారుదల ఎక్కువగా గల రాష్ట్రం ఏది?**
1) హర్యానా 2) పంజాబ్
3) ఉత్తరప్రదేశ్ 4) పశ్చిమ బెంగాల్

**2. ఎల్ నినోను ఏ విధంగా కూడా పిలుస్తారు?**
1) వడగళ్లు 2) దక్షిణ డోలాయనం
3) టోర్నడో 4) జెట్ ప్రవాహం

**3. ఏ అక్షాంశంతో పాటు ఉపఅయన రేఖ అధిక పీడన పట్టీలు/ మేఖలలు ఏర్పడతాయి?**
1) $45^0$ ఉత్తర, దక్షిణ 2) $30^0$ ఉత్తర, దక్షిణ
3) $90^0$ ఉత్తర, దక్షిణ 4) $5^0$ ఉత్తర, దక్షిణ

**4. కొరియాలిస్ శక్తి ప్రభావం లేని ప్రాంతం?**
1) భూమధ్య రేఖ 2) కర్కట రేఖ
3) మకర రేఖ 4) ధ్రువాలు

**5. భారతదేశ నాణ్యమైన, అతిపెద్ద బొగ్గు నిక్షేపాలు గల ప్రదేశం?**
1) గోండ్వానా శిల 2) దక్కన్ ట్రాప్ (నాపలు)
3) వింధ్య శిల 4) కడప శిల

**6. ప్రచండ చక్రవాతాలు (టైఫూనులు) ప్రధానంగా ఏ మండలంలో సంభవిస్తాయి?**
1) $6^0$, $20^0$ భూమధ్య రేఖకు ఉత్తర, దక్షిణంగా
2) $30^0$ భూమధ్య రేఖకు ఉత్తర, దక్షిణంగా
3) $45^0$ నుంచి $50^0$ భూమధ్య రేఖకు ఉత్తర, దక్షిణంగా
4) భూమధ్య రేఖకు $60^0$ ఉత్తర, దక్షిణ ప్రాంతం

**7. భారతదేశంలో బాక్సైట్ నిల్వలు అత్యధికంగా గల రాష్ట్రం?**
1) జార్ఖండ్ 2) మహారాష్ట్ర
3) ఒడిశా 4) గుజరాత్

**8. రాగి ఖనిజ నిక్షేపాలు విస్తారంగా లభించే రాష్ట్రం ఏది?**
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) జార్ఖండ్ 4) పశ్చిమబెంగాల్

**9. దేశంలోని ఏ రాష్ట్రం గొర్రెల పెంపకంలో ముందున్నది?**
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**10. డీజిల్ ఇంజిన్ల లోకోమోటివ్‌లను ఉత్పత్తి చేసే ప్రదేశం?**
1) వారణాసి 2) చెన్నై
3) హైదరాబాద్ 4) ముంబయి

**11. కింది వాటిలో ఒక గ్రహాన్ని భూమి కవల అంటారు?**
1) బుధుడు 2) అంగారకుడు
3) శుక్రుడు 4) నెప్ట్యూన్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-3, | 2-2, | 3-2, | 4-1, | 5-1, |
| 6-1, | 7-3, | 8-1, | 9-2, | 10-1, |
| 11-3 | | | | |